మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

ఉదయగిరిలో ప్రజాతీర్పు తారుమారు

- **నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం**
- **వైయస్ఆర్సీపీ నేత మేకపాటి అభినవ్ రెడ్డి**



నెల్లూరు జిల్లా: ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజాస్వామ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైయస్ఆర్సీపీ నేత మేకపాటి అభినవ్రెడ్డి అన్నారు. పలు ఎన్పీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినా ఫలితాలను నిలిపివేయడం, ఎన్నికల అధికారులు ఫలితాలను తారుమారు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి మీడియాను అనుమతించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ప్రజాతీర్పును అధికారిక ప్రకటనలతో మార్చలేరని అభినవ్రెడ్డి స్పష్టం చేశారు. అధికారికంగా విజయం ప్రకటించినంత మాత్రాన ప్రజల విశ్వాసాన్ని సృష్టించలేరని, ఉదయగిరి ప్రజలు జరిగిన పరిణామాలను మరచిపోరని అన్నారు. వైయస్ఆర్సీపీ తరపున పోటీ చేసిన 83 ఎన్పీటీసీ, 8 జెడ్పీటీసీ అభ్యర్థులు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపుల మధ్య ధైర్యంగా పోరాడారని, గెలిచిన చోట స్పష్టమైన మెజారిటీలతో గెలిచామని, ఓడిన చోట కూడా స్వల్ప తేడాలతోనే ఫలితాలు వచ్చాయని తెలిపారు.